
భానుమతి

**తను చిన్నప్పటినుండ నాకళ్లె దుటే పెరిగినా ఈ యేడాదిలో**

తన శరీరంలోనూ అందంలోనూ మార్పులు కలిగినట్టే తన ఆలోచనా పరధుల్లో కూడా ఎంతో తేడా నాకు స్పష్టంగానే కనిపిస్తున్నది.

భానుమతి మనసు నేను చదవగలను. ఆ విషయం ఆ పిల్లకూ తెలుసు. "మీరు కంత్రీ" అంటుంది.

"నీవు తక్కువ చుప్పనాతీ" అంటూ నవ్వేసేవాన్ని. 'హు' అని కనుల చివర్ల నుండి చూసి మూతి విరిచేది.

నా దగ్గర తనకి ఎంతో చనువు, స్వతంత్రం ఉంధి. అందుకే ధైర్యంగా తన మనసులోని మాటలు అనేయగలదు.

అక్కయ్య కూతురు రోహిణి, భానుమతి ఇద్దరూ స్నేహితులు—వీళ్ళకు మరో స్నేహితురాలు సరస్వతి. ముగ్గురూ ఇంటర్ చదువుతున్నారు. రోజూ సాయంత్రం కాలేజీ వదిలేక చదువు వంకతో ముగ్గురూ డాబామీద చేరేవారు. భానుమతి అన్న నాస్నేహితుడే. చిన్నప్పటి నుండీ వాళ్ళింట్లోనే ఎక్కువ సమయం గడిపేవాడిని. అందుకే భానుమతికి అంత చనువు నా దగ్గర.

ఆఫీసు నుండి రాగానే బట్టలు మార్చుకు వచ్చి కుర్చీలో చేరగిలబడి ఆకాశంకేసి చూస్తుంటే భానుమతి ఎగరొప్పతూ పైకి వచ్చేసింది.

"చంపుతున్నారు బాబూ చెప్పండి" అంటూ చటుక్కున పక్కనే వున్న చాప మీద కూలబడింది.

"నీకు పొగరెక్కింది" పళ్ళు బిగించి ఓసారి ఎగాదిగా చూసేను బలవంతాన కోపం అభినయిస్తూ.

"ఎవరు చెప్పేరు" కళ్లు చిట్లించిచూస్తూ తను కొద్దిగా కోపం తెచ్చుకోవడానికి ప్రయత్నించబోయిచేతనవకనవ్వేసింది.

"ఒకరు చెప్పేదేంటి. నాకు తెలియదనుకున్నావా" మీరున్నారా' ఆమాటలో ఏదో అర్థం.

'మరెవరనుకుంటున్నావు?" పై నుండి ఎగాదిగా చులపిగా చూసేశాను. అలా చూస్తే తనకి సిగ్గని నాకు తెలుసు. కావాలనే అలాచూస్తాను. కొద్దిక్షణాలు సిగ్గుతో కనులు దించుకుంది.

తనూ అలానేచూస్తూ "రోహిణి వుందనుకున్నాను"-నవ్వేసింది.

"క్రింద స్నానంచేస్తున్నది దాకూర్చో" అన్నాను.

"వద్దులే నే వెళ్తా"

"ఏం నీ స్నేహితురాలు లేకుంటేకూర్చోకూడదా?"

"ఎందుకు కూర్చోవడం." కనుబొమ్మలు ముడివేసి మూతి తిప్పేసింది.

"ఏధవ ప్రశ్న"

"నే వెళ్తా"

"అబ్బ కూర్చోమంటుంటే"

# నేను

## రెంటాల హనుమత్ ప్రసాద్

"అది మీ భ్రమ" ఓక్షణంపాటు కను రెప్పలు మూసేసి నమ్మకంగా అనేసింది "భ్రమ ఏమిటి నీ బొంద" నవ్వుతూ అన్నాను

"హు" అనేసింది అదోలాచూస్తూ

అలా తను చూస్తే నాకిష్టం ఆచూపుల్లో ఓ విధమైన నిర్లక్ష్యం, అహంకారం, పొగరుమోత్తనం, అందం, చిలిపితనం అన్నీ కొట్టొచ్చినట్టు స్పష్టమవుతాయి

"అవునూ ఏమిటీమధ్య మా స్నేహితురాలు సరస్వతితో నవ్వుతూ మాట్లాడేస్తున్నారు" చిరుకోపంగాచూస్తూ ఏదో అనుమానంగా అడిగేసింది

"అసూయగాఉందా"నవ్వుతూ అన్నాను.

"నాకేందుకు ఎవరెట్లాపోతే. ఐనా మీ బుద్ధి నాకు తెలియందైతేకదా" కచ్చగా చూస్తూ పిడికిలి బిగించి కళ్లు కోపంగా పెట్టేసింది

"అలా బాప మీద నీవు మూతి ముడుచుకు కూర్చుంటే ఎంత ముచ్చటగా వున్నావో తెలుసా" కాస్త ముందుకు వంగి అన్నాను

"నాబొంద ముచ్చట" అని నుదురు కొట్టుకుంది ఓసారి పెద్ద ఆరిందాలా

"నిజం నీకు తెలియదు"

"ఇలాకూట్లాడొద్దనిఎన్ని సార్లుచెప్పాను"

"మరేం మాటాడమంటావు"

"అబ్బ ఊరికే విసిగించకండి నే వెళ్ళిపోతా" కోపంగా అంది

"నా బంగారానివి కదూ కూర్చో నీవు పోతే నాకు బోర్ కొట్టేస్తుంది నీ వెప్పు డొస్తావా అని నే నెదురు చూస్తుంటే నీ ఎలా వెళ్ళిపోతానంటావేం"

"ఊ- మీతో కూర్చుని కబుర్లాడదామని వచ్చాననుకున్నారా- ఆశ పాపం" కోపాన్ని మర్చిపోయి నవ్వేసింది.


**రు. 25,000 బహుమతులు గెలవండి. ఎంట్రీ ఫీ లేదు! ఉచిత పోటీ**


| | | |
|---|---|---|
| 10 | 15 | 8 |
| 9 | 11 | 13 |
| 41 | 7 | 12 |
| (మాదిరి మొత్తం 33) | | |

మొదటి బహుమతి రాజ్‌దూత్ మోటార్‌సైకిల్, కలర్ టి వి, లేక- 7000 రు రొక్కం (ఏదో ఒకటి)

కన్సొలేషన్ బహుమతి 101 మిక్సర్ కమ్ గ్రైండర్ సగం ధరకే వ్యాపార అభివృద్ధి పథకంపై ప్రమోటర్లదే తుది నిర్ణయం.

కాగితంపై 9 ఖాళీ గళ్లకు పై విధంగా గీయండి 8 నుంచీ 16 వరకు అంకెలని వుపయోగిస్తూ, ఎటు కూడినా మొత్తం 36 రావాలి ఒక అంకె ఒకసారే వుపయోగించాలి. మొదట చేరిన ఎంట్రీకి లిఫ్ట్ వాచీ బహుమతి. 15 రోజులలోగా ఎంట్రీలు చేరాలి.

ROSH ELECTRICALS & ELECTRONICS
P.O.Box No.9403.Delhi-110051




"అలా నవ్వక"
"మరెలా నవ్వాలి"
"నువ్వలా నవ్వుతుంటే ఆరెండు బుగ్గలు పిండేయ బుద్ధవుతుంది."
"ఆ... ఆ... అవుతుంది, నేనేం ఊరుకోను."
"ఏం చేస్తావేం" అంటూ లేవబోయాను.
"మీరు లేచారంటే నే ఊరుకోను!"
"పరుగెడతావా"
"నన్నందుకోలేరు."
"అర్ధకాళ్ళేసుకుని నీవెం పరిగెడతావు" ఉడికించబోయాను.
"రన్నింగ్‌లో ఫస్ట్ వచ్చేను తెలుసా."
"కుక్క 'భౌ' అన్నప్పుడా?"
"నాకేం భయం లేదు" మూతి కోపంగా పెట్టేసి చూసింది.
"సర్లేగాని ఇందాక అన్నావు, నా స్నేహితురాలు సరస్వతితో ఈ మధ్య నవ్వుతూ మాట్లాడేస్తున్నారేమిటి అని. నే మాట్లాడితే నీకేం, ఆ అమ్మాయి నీలా చుప్పనాతి కాదు. బుద్ధిమంతురాలు. చక్కగా చదువుకుంటుంది. అలాంటి వాళ్ళని చూస్తుంటే ఎవరికైనా చక్కగా మాట్లాడబుద్ధేస్తుంది."
"ఆ...ఆ...ఆవిడగారి మంచితనం ఎవరికి తెలీదు..." మూతి విరుచుకుంటూ చేతులు తిప్పేసింది.
"అలా అంటావేం. ఆ అమ్మాయి మంచితనానికి ఏమయ్యింది ఇప్పుడు."
"మీకు తెలియదు లెండి."
"చెప్పరాదూ"
"చెప్పకూడదు"
"ఏం చెబితే"
"అబ్బబ్బ... అన్నీ మీకే కావాలా మా ఆడవాళ్ళ మధ్య ఎన్నో ఉంటాయి. అవి అన్నీ చెప్పకూడదు" కోపంగా చూస్తూ అనేసింది
నాకు నవ్వొచ్చింది భానుమతి మాటలకు. తన వయసు పదహారుకు మించవు తన తల్లో ఎన్ని ఆలోచనలో-ఈ యేడాది

నుండి తను చాలా నేర్చేసుకుంది, చిలిపితనం ఎక్కువయ్యింది భవిష్యత్ మీద ఈ వయసు ఆడపిల్లల్లో ఎన్ని ఆలోచనలుటాయో, అవి ఏరకంగా ఉంటాయో, వారే విధంగా ఆలోచిస్తారో నేను బాగా ఊహించగలను. నాకు ఆడపిల్లలతో ఎక్కువపాటి పరిచయం వుండటమే దానికి కారణం. వాళ్ళ మాటలు, వాళ్ళ చేష్టలను బట్టి వాళ్ళ ఆలోచనలను సరిగానే ఊహించగలను. ఇదిగో ఆకోవకు చెందినదే భానుమతి.

వయసు పదహారులో పడుతుంటె ఒంపు సొంపులు ఆమె ఒంట్లో ఎక్కువగా కనబడున్నాయ్. రంగు చామనచాయ. ఐనప్పటికి గొప్ప వర్చస్సువుంది ఆమె ముఖంలో. అంత కళ వుండబట్టే కాబోలు భానుమతి నా కళ్ళను ఆకర్షిస్తున్నది. చక్కటి ముక్కుతో పెద్ద కళ్ళతో నవ్వితే అందమైన పలువరసతో ముచ్చటైన మూర్తితో నా ప్రాణం తీస్తున్నది ఈ మధ్య రోహిణీ తనూ నా దగ్గర సాయంకాలాలు లెక్కలుచెప్పించుకునేవారు.

నా దగ్గరున్న చనువుతో నన్ను రెచ్చగొడుతున్నది మాటలతోటి, చిలిపితనంతోటి. అదీ ఈ మధ్య కాలంనుంచే అంతకు మునుపు తనలో ఉత్త అమాయకత్వమే కనబడేది నాకు వయసు ఆమెలో చిలిపితనాన్ని రేపుతున్నది అని నాకు తెలియంది కాదు.

"నీవు ఫలానా యాక్టరస్‌లా అందంగా వుంటావు" అనేవాణ్ని

"ఛీ, నేనేం అలా వుండను నాదీ ఒక అందమేనా అదెంత బాగుంటుందో.





| | | |
|---|---|---|
| 15 | 20 | 19 |
| 22 | 18 | 14 |
| 17 | 16 | 21 |

(మాదిరి మొత్తం 54)

మొదటి బహుమతి కలర్ టి. వి. లేక 10,000 రూ/- రెండవ బహుమతి . 101 జపాన్ మోడల్ సూపర్ సౌండ్ నేషనల్ టేప్‌రికార్డర్. 150/- లకే (చైన్ లింక్) ఇది వ్యాపార అభివృద్ధిపథకం.

నిబంధనలు : పై విధంగా గళ్ళు గీసి 18 నుంచి 21 వరకు అంకెలని ఉపయోగిస్తూ ఎటుకూడినా 51 రావాలి. మొదట చేరిన ఎంట్రీకి ఫులన్ సూట్ బహుమతి. 15 రోజులలో పోస్టుకార్డుపై ఎంట్రీలు చేరాలి.

**SAMFALI TRADERS (J. 81)**
**P B. No. 7082. Delhi 110002**




అబ్బ నే చెప్పలేను ఎంత చక్కగా ఉంటుందో దానికి ఫలానా ఫలానా శారీలు ఒప్పుతాయి" అంటూ ఏమేమో చెప్పేసి ఆఖరికి నిజంగా నేనలా ఉంటానా అని చిలిపిగా చూసేది

"నిజం చెబితే నమ్మిచావవు నాకక్కడే కోపం వస్తుంది నిన్ను పొగడాల్సిన అవసరం నాకేంటి అలా వుంటావు కాబట్టి చెప్పేను" అని కోపంగా అనే వాడిని పొగడ్తల్లో ఇదో రకంకదూ ఐతే నిజమేనన్నమాట. నన్ను చక్కగా గుర్తించేరు సుమా అన్నట్లు ఓ సారి ఇష్టాపూర్వకంగా చూసేసి "మా ఫ్రెండ్స్ కూడా నువ్వు ఫలానాలా వుంటావన్నా, అనేవారు ఏమో అనుకున్నాను... హు..." అని మళ్ళీ ఓసారి చిరుకోపంగా చూసేది.

"ఏమిటి మీరు ... ఇందాకట్నుంచీ చూస్తున్నా. నా ముఖంవంక అలా చూస్తారేంటి...నా ముఖాన ఏమీ కోతు లాడటంలా..." అనేసి రెండు అర చేతులు ఓ సారి నా కళ్ళముందుంచి వెంటనే వెనక్కి తీసుకుని కళ్ళుమూసి ఓసారి కదిలి మరీ చెప్పు చిరుకోపంగా చూడసాగింది

నవ్వాను తన మాటలకు.

కోపంగా వెట్టేసి బుంగమూతి పెట్టే స్తుంది. నామీద కోపంతో మెటికలు విరుచుకుంటూ ఉంటుంది. రోహిణిని, సరస్వతినీ ఇద్దర్నీ ఆడి పోసుకుంటుంది, దేశంలో మొగాళ్ళని దుమ్మెత్తి పోస్తుంది అప్పటికీ నేను లొంగకుంటే కళ్ళవెంట నీళ్ళు పెట్టుకుంటూ కూర్చుంటుంది

ఇదో-అప్పుడన్నమాట నాలో చలనం కలిగేది తను కళ్ళ వెంట నీళ్ళు పెట్టుకుంటే నేను చూడలేను "ఏయ్ ఊరుకో" అంటాను

అబ్బే ఊరుకుంటుందా ఊహు విసురుగా తల తిప్పేసుకుంటుంది

ఇది గమనించి సరస్వతి రోహిణి "ఇప్పుడే వచ్చేస్తాం" అని క్రిందకు వెళ్ళిపోతారు

మా ఇద్దరి వ్యవహారం వాళ్ళిద్దరికీ

తెలుసు ఇలా మేము గొడవ పడటం, ఆ తరువాత తను ఏడ్చెయ్యడం, నేను బతిమలాడటం, ఆఖరికి మా ఇద్దరం ఒక జట్టుగా తయారయ్యి రోహిణిని, సరస్వతిని ఏదో విషయం మీద ఆట పట్టిస్తుంటే వాళ్ళు కోపంతో ముఖాలు పెట్టేసుకుని 'హు ఎంతైనా భానుమతంటేనే మీకిష్టం మేమంటే మీకెందుకు పడుతుంది' అంటూ చటుక్కున క్రిందకుదిగిపోయేవారు

అప్పుడు వాళ్ళ మాటల్లోని అర్థం తెలిసి కంగారు పడిపోతుంది భానుమతి. "మిమ్మల్ని...అస్సలూ..." కచ్చగా పళ్ళు నూరేసి మీద మీదకు వచ్చేస్తూ "చూడండి వాళ్ళేమంటున్నారో నేనంటే మీ కిష్టంట. పిచ్చి బొంద. వీళ్ళకేం తెలుసు.. ఇదంతా నటనని ..." అని ఓ క్షణం ఆగి "మీ బుద్ధి ఎవరికి తెలియదూ. నిన్ననే చూడలేదనుకున్నారుకదూ... ఎదురింటి వసంత వంక మీరు చూడటం, తను నవ్వుతూ చూడటం...హు" అని ఓసారి కోపంగా చూసేసి "ఎవరిదగ్గర మాటలు వాళ్ళ దగ్గర. ఛీ..." విసురుగా నా ముఖం మీద జడపడేటట్లు విసిరి రుసరుసలాడుతూ దిగిపోతుంది భానుమతి.

నేను కోలుకుని తల దిమ్ము వదిలించుకుంటున్న సమయంలో తిరిగి నవ్వుకుంటూ ముగ్గురూ పైకి వచ్చేవారు. భానుమతి ఎలా వుడికించేవాడినంటే తను రాగానే సీరియస్‌గా వుండేవాడిని. రోహిణితోటి, సరస్వతితోటి నవ్వుతూ గబగబా మాట్లాడేవాడిని. భానుమతి వంక అస్సలు చూడను. తను మాటలు


WIN PRIZES WORTH Rs. 40 000



రు 75 000 విలువగల బహుమతులు గెలవండి.

| | | |
|---|---|---|
| 12 | 17 | 10 |
| 11 | 18 | 15 |
| 16 | 9 | 14 |

(మాదిరి మొత్తం, 39)


మొదట చేరిన 6 ఎంట్రీలకి ఉచితంగా మిక్సర్ లభిస్తుంది

బహుమతులు టి వి టేప్ రికార్డర్ కన్సొలేషన్ బహుమతులు • నేషనల్ టూ ఇన్ వన్ మోడల్ ట్రాన్సిస్టర్ 310/- విలువైంది 180/-లకే లభిస్తుంది వ్యాపార అభివృద్ధి పథకం చేరిన 10 ఎంట్రీలకి రిస్ట్‌వాచీ ఉచితంగా లభిస్తుంది

పోస్టుకార్డుమీద 9 ఖాళీగళ్ళను మాదిరి విధంగా గీయండి 10 నుంచి 18దాకా అంకెలని వుపయోగించి ఎటు కూడినా 42 రావాలి ఒక అంకె ఒకసారే వుపయోగించాలి 15 రోజుల్లో ఎంట్రీలుచేరాలి మొదట చేరిన 10 ఎంట్రీలకి రిస్ట్‌వాచీ బహుమానం

| | | |
|---|---|---|
| 18 | | |
| | 14 | |
| | | 15 |

**B. S. ENTERPRISES**
**P. B. No. 9455 Delhi-110051**




కలిపి పలకరించబోతే విననట్లు వాళ్ళిద్దరితో హడావుడిగా మాట్లాడుతూ ఉండిపోయేవాడిని

ఇక అప్పుడు చూడాలి భానుమతి ఉడుకుమోత్తనం, నామీద తనకి కలిగే కోపం. అసలైన భానుమతి అందం అప్పుడే కనబడేది -అప్పుడు మాత్రం దగ్గరగా తీసుకుని కోపంతో చూసే ఆ కళ్ళను, అదిరే పెదిమలనూ, కోపంతో ఎర్రబడ్డ బుగ్గలనూ ముద్దాడాలనిపిస్తుంది

అమ్మో అంత ధైర్యమే! నాకు లేదు. కానీ కనుల చివర్లనుండి తృప్తిగాచూస్తూ వుండేవాడిని ఉడుకుమోత్తనంవల్ల బయటపడ్డ అందాన్ని

నేను ప్రేమగా తన తల నిమురుతూ "పిచ్చిదానా! ఎందుకు కోపం. నేనేమన్నాను"

"ఉండండి" అంటూ నా చెయ్యి విసురుగా విదిలించేది

"మరి నేనెందుకు ఇందాక నీతో సరిగా మాట్లాడలేదో అడగవేం..."

"ఊఁ . చెప్పండి ఒకథ" కోపంగా చూసేది.

"కథకాదు వున్నదే. సాయంకాలం నేను ఆఫీసునుండీ వస్తుంటే నన్నుచూసి కూడా చూడనట్లు వుండిపోయావేం. కాస్త ముఖంలో చిర్నవ్వు తెచ్చుకో వచ్చు పలకరింపుగా- అంత కానివాడికి మల్లే చూడకుంటే నన్ను" కోపంగా అరిచినట్లుగా అడిగేవాడిని.

"ఎందుకంత గొంతు చించుకుంటారు. మెల్లగా చెప్పొచ్చుగా" కోపంగాఅనేది.

"సరే చెప్పు" అంటూ కోపాన్ని అదుపులో పెట్టుకుంటూ సిగరెట్ వెలిగించేవాడిని.

"నా పక్కనే, మా నాన్న ఉండటం చూశారుగదా"

భానుమతి ఏం చెప్పబోతున్నదో నాకు తెలుసు

"ఎందుకు నేను నవ్వలేదో ఆ మాత్రం తెలుసుకోలేరూ...నేనూ మీవంక చూసాం నవ్వితేఏమనుకుంటాడు మా నాన్న" కోపం అనేది.

"ఏమనుకుంటాడు"

"అబ్బబ్బ...చంపుతున్నారు కదా నన్ను

ఆసలు ఖిల మాట్లాడటం నాద బుద్ధ తక్కువ అసలు మీరు కిందకు దిగి పోండి ఎందుకు మీరు ఇక్కడ?" కోపంగా అనేది.

"సరే, ఐతే నేను ఉండటం నీ కిష్టం కాదన్న మాట." తల ఆడిస్తూ నా కేదో అర్థమయిందిలే అన్నట్లు చూసేవాడిని.

"అబ్బ సర్లే ఉండండి"అంటూ తల పట్టుకునేది అంతా ిద్వా ిసే ఇది కాకుంటే నేను కోపంగా క్రిందికి ఁగి పోయానన్నకోండివెంటనే గొంతు పట్టు కున్నంత పని చేస్తుంది

"అంటే, నేను వెళ్ళిపొమ్మంటే వెళ్ళి పోవడమే ఎప్పుడు నా ముఖం చూడ కుండాా వెళ్ళిపోదామా అని మాస్తుంటా రాయె ఎదురింటి వసంతో లేక మీఅక్క కూతురు రోహిణో, సరస్వతో ఐతే పూసుకు పూసుకు ఁబుర్లాడతారు"అనేసి పళ్ళుకొరుకుతూ ఎటో చూస్తూ ఉండి పోయేది

అప్పుడు చూడండి నా పరిస్థితి...ఏడ వాలో, నవ్వాలో అర్థంకాదు

"అదికాదుభానూ, నీ కెందుకంత కోపం? నేనేమన్నానని? నీకేమో అంతా అను మానం..."

"బుద్ధొచ్చింది ఈసారి చచ్చినా సర స్వతితో మాట్లాడను. ఎదురింటి అమ్మాయి వంక చూడను. రోహిణితో కూడా మాట్లాడను. నీ ఒక్కదానితోనే మాట్లాడతాను. నీవెట్లా చెబితే అట్లా విం టాను. సరేనా. ఆకోపాన్ని ఆపేసి ఓ సారి నవ్వు. లేకుంటే ఇక నీతో చచ్చినా మాట్లాడను తెలిసిందా" చిరు కోపంగా అనేవాడిని

"ఊం అంతా బడాయి. నిజంగా నా మాటలన్నీ వినేవారే" అంటూ గోముగా చూసి మెల్లగా నవ్వేది.

ఎవ్వరూలేకుంటే బుగ్గలు పట్టుకునేవాడిని

"ఇదో అదే వద్దనేది" నవ్వుతూ కోపాన్ని అభినయించేది

"ఫో దొంగ మొహమా" అంటూ పుస్తకంలో తల దూర్చేవాడిని

"ఏమిటి ఆ ఆలోచన ఇందాకట్నుండీ చూస్తున్నా చంపుతున్నారు నన్ను. ఐతే నే కిందకు దిగి వెళ్ళిపోతున్నాను" అంటూ విసురుగా లేచి గబగబా వెళ్ళి పోయింది భానుమతి. నే నీ లోకంలోకి వచ్చేసి

"ఏయ్. నిన్నే..."అనిపిలుస్తుండేసరికే వెళ్ళిపోయింది.

మళ్ళీ ఇంతలోనే ముగ్గురూ బిలబిల మంటూ పైకొచ్చేశారు

హెగరుగా నవ్వుతూ వాళ్ళిద్దరివంకాచూసి "రండే అలావెళ్ళి కూర్చుందాం"అంటూ నాకు దూరంగా వాళ్ళిద్దర్ని తీసుకువెళ్ళి నాళ్ళతో కూర్చుని గాలికి ఎగురుతున్న ముంగురులను సర్దుకుంటూ హఠాత్తుగా ఏదో గుర్తుకు వచ్చినదానిలా చెప్పి నా వంకచూస్తూ నవ్వింది. వాళ్ళిద్దరూ నా వంకే చూసి నవ్వుతుండటంతో నాకు తెలిసిపోయింది అంటే నామీదే ఏదో చెబుతూన్నదన్నమాట. నాలో నేను కోపంగా ఉండిపోయేను

ఆ తరువాత వాళ్ళు ముగ్గురూ ఎక్కువ సేపు చదువుకోవడంలో మునిగిపోయేరు మధ్యమధ్య భానుమతి చూపులూ నా చూపులూ కలుసుకుంటూనే ఉన్నాయి. ఓరిపిగా తను నవ్వుతూనే ఉంది. మా

ఇద్దర్ని మధ్యమధ్య వాళ్ళిద్దరు గమనిస్తున్నారని కూడా నాకు తెలుసు

చీకటి పడుతూండటం నలుగురమూ లేచాము

* * *

దాదాపు నెలరోజుల తరువాత భానుమతి మళ్ళీ మేడమీదకు వచ్చింది. ఇన్నాళ్ళు తను కనబడకపోవడంతో, నేనుపడ్డబాధ, కోపం, నన్ను కలవలేదేమో అన్నఆరాటం అన్నీ ఒక్కసారిగా కలిసి కళ్ళతో పళ్ళు నూరుతూ "హు సిగ్గులేదూ ఇన్నాళ్ళకా కనబడేది సిగ్గులేనిదానా ఇప్పుడు మాత్రం ఎందుకొచ్చావ్..." కోపంగా అడిగాను

"మీకోసం రాలేదు" హర్ట్ అయ్యేను భానుమతి మాటలకు

నా కోసం... నాతో మాట్లాడటం కోసం వచ్చిందనుకున్న భానుమతి నుండి అంత నిర్లిప్తంగా ఏమీ పట్టనట్లు సమాధానం వచ్చేసరికి కోపంతో ఊగిపోయాను

"మరి ఎవరి కోసం వచ్చేవ్"

"రోహిణి కోసం"

"కిందనే ఏడ్చిందిగా" కోపంగాఅన్నాను

"పైకి పద వస్తున్నాను అన్నది. అందకని వచ్చేను" కనుచివర్ల నుండిచూస్తూ అంది

"నువు మారిపోయావు" కోపంగా అరిచాను

అదోలా చూస్తూ "ఎప్పుడూ ఒకేలా వుండను కదా" అనేసింది

"నీకేం పోయేకాలం పుట్టింది?! అలా మాట్లాడుతున్నావ్ చెప్పు నేనేమన్నాను ఎందుకు రావడంలేదు? రోహిణిని కూడా అడిగాను కారణం చెప్పకుండా దాటేసింది అంతకుముందు భానుమతివికావు నివు నీకేదో దయ్యం పట్టింది చెప్పు ఎందుకలా మారేవు. " కోపంగా అడిగాను కనుల చివర్ల నుండి నిరసనగా




చూసి ఊరుకుంది

'హు' ఓసారి విరక్తిగా నవ్వేసి, నావంక ఓసారి ఏ భావమూ వ్యక్తంకాని చూపు సారించి మెదలకుండా వుండిపోయింది

"చెప్పవు కదూ.. నేనేమన్నాను? ఎంత ఆప్యాయంగా చూసేను ఇది న్యాయంగా ఉందా నీకు నీవు నన్ను చూడకుండా ఉండగలవేమోకాని నేను మాత్రం నిన్ను వదిలి ఉండలేకపోతున్నాను. పిచ్చెక్కేట్లు ఉంది పోనీ నన్ను ఎవరేమైనా అన్నారా"

"మీకు చెప్పినా అర్థంకాదు..." చటుక్కున అనేసింది

"అర్థం చేసుకోగలను ఏమైందో చెప్పు" అసహనంగా చోటు చేసుకో సాగింది నాలో

ఒక్క క్షణం ఆగి "మీగురించి, నా గురించి నలుగురూ ఏమనుకుంటున్నారో తెలుసా..."

"ఎవరా నలుగురు..." ఆశ్చర్యంగా అడిగాను

"వెధవ జోకులు ఆపండి చుట్టుపక్కల వాళ్ళే, రోహిణీ, సరస్వతిల దగ్గరనుండి ...ఇంట్లోనూ, కాలేజీలో కూడా..." కోపంగా అంది

"ఏమనుకుంటున్నారో చెప్పమంటుంటే'

"ఇంకా అర్థం కాలేదా వేషాలేయకండి నాకు అసహ్యంగా ఉంది అలా నలుగురూ మనగురించి అనుకుంటుంటే..."

"ఓహో, ఐతే నలుగురి కోసం నన్ను వదులుకుంటావన్నమాట ఇంత కాలం నుంచీ చూపించిన అభిమానం, ప్రేమా ఏమయినాయి ఎవరో ఏదో అనుకుంటున్నారని నాకు దూరంగా ఉండాలా అంత భయం కలిగిన దానివి నాతో ఎందుకు అలా ప్రవర్తించడం. నన్నిలా ఈనాడు ఎందుకు బాధించడం?..."

కోపంగా అడిగాను

భానూ నిన్ను నేను ప్రేమిస్తున్నాను అని చెప్పడానికి నాలో పిరికితనం. ఆ ముక్క చెప్పడానికి నా గొంతులో ఏదో అడ్డుకుంటున్నది తను కూడా ఇంత వరకు బయటపడలేదు తను తీసుకున్న చనువును, చిలిపి మాటలు, ఆ చూపులను బట్టి నేను సరిగానే అర్థంచేసుకున్నాను భానుమతిని నేనంటే ఇష్టం కానీ తనకే ధైర్యం లేదు. ఆ విషయం తెలుస్తునే ఉంది.

"భానుమతీ" రోహిణి పిలిచింది క్రింది నుండి

"నే వెళ్తున్నా"

"మళ్ళీ ఎప్పుడు కనబడతావ్"

"చెప్పలేను"

"ఎంత పొగరు" కోపంగా అరిచాను

నవ్వింది కనుల చివర్ల నుండి చూస్తూ

"వస్తాలెండి వీలున్నప్పుడు"

"రోజూ రావలసిందే" అంటూ బుగ్గలు అందుకోబోయేను

"అక్క రమ్మంటున్నారు! తిమ్మన్న బంటీ' వెక్కిరించి క్రిందకు పరుగెత్తింది. తృప్తిగా వెక్కివాలి సిగరెట్ వెలిగించాను

ప్రేమలో పడని వాడు ఈ ప్రపంచంలో ఒక్కడూ ఉండడేమో, "నేను గలనూ" అని ఎవరైనా అంటే మాత్రం నేనూరుకోను ఎందుకంటే జీవితంలో ప్రతివాడూ ఏదో సమయంలో ప్రేమకు గురయి తీరతాడు ఇందులో లేశమైనా అబద్ధం వుండదు. అదీ నా నమ్మకం భానుమతి తోటి నా పరిచయం ఆఖరికి ఈ రూపం దాల్చింది దీని ముగింపు ఎమవుతుందో నాకు తెలియదు మరోసారి భానుమతి గురించి చెబుతాను

జ్యోతి